ఘనంగా రాగిడి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు



సాధన దివ్యాంగుల పాఠశాల విద్యార్థుల మధ్య కేక్ కట్ చేస్తున్న ఆర్ఎల్ఆర్ టీం సభ్యులు



మల్లాపూర్: బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు, మధుర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నాచారం సాధన మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు అన్నదానం చేపట్టారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, రాజమోహన్‌రెడ్డి, సంతోష్‌కుమార్, ఎండీ రిజ్వాన్, కరుణాకర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, పవన్‌కుమార్, మహేష్ కుమార్, శ్రీనివాస్‌యాదవ్, రాహుల్, రాజ్‌కుమార్, సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

బీజేపీ రాష్ట్ర నేత మల్కా కొమురయ్య



కార్పొరేటర్లతో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తూ..

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని కామాక్షిపురం కమ్యూనిటీ హాల్‌లో శనివారం పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర నేత ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పల్లవి విద్యాసంస్థల అధినేత మల్కా కొమురయ్య, కార్పొరేటర్లు బండారు శ్రీవాణి వెంకట్‌రావు, కక్కిరేణి చేతన హరీష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకుని లబ్ధిపొందాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు శ్రీనివాసచారి, దుర్గేష్, నారాయణ దాసు, సుధాలింగం పాల్గొన్నారు.

మల్లారెడ్డి సేవా ట్రస్ట్ సేవలు అభినందనీయం



అల్వాల్: మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రాజీవ్‌గాంధీనగర్ ఇందిరానగర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్ సబితాఅనిల్‌కిషోర్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. స్థానికులు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మోసిన్, రఫీక్, సాబెర్, రజాక్, కాలనీవాసులు తదితరుల పాల్గొన్నారు.

ఎల్లప్పుడూ దళితుల అభ్యున్నతికి కృషిచేస్తా

మల్లాపూర్: దళితుల అభ్యున్నతికి కృషి చేస్తానని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి హెచ్ఆర్.మోహన్ అన్నారు. దళిత జన సమితి రాష్ట్ర కార్యాలయంలో దళిత జనసమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరితో శనివారం సమావేశం అయ్యారు. అనంతరం హెచ్ఆర్.మోహన్‌ను సత్కరించారు. కార్యక్రమంలో డీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంపత్, కార్యదర్శి బాలయ్య, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సంపత్, వెంకన్న, కళ్యాణ్ పాల్గొన్నారు.



ప్రభుత్వ స్కూళ్లలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డీఈఓ విజయకుమారి

కుషాయిగూడ: విద్యార్థుల అభిరుచులకు తగ్గట్టు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించినప్పుడే వారు లక్ష్యానికి చేరువ అవుతారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కుషాయిగూడ జిల్లా పరిషత్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలను జిల్లా విద్యాధికారిణి విజయకుమారితో కలిసి శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు పెంచి ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం పెంచాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఆ దిశగా విద్యాబోధన చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పాఠశాలలో వసతుల కల్పనకు తనవంతుగా పూర్తి సహకారం అందజేస్తానన్నారు. డీఈఓ విజయకుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. ఇన్‌స్పెక్టర్ మహేష్ షీటీమ్స్ పనితీరు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించి అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్ఎం పాపిరెడ్డి, రిటైర్డ్ పీఈటీ రమేష్‌రెడ్డి, స్థానిక నేతలు సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, నేమూరి మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

రాజకీయలకు అతీతంగా అభివృద్ధి

మల్లాపూర్: రాజకీయలకు అతీతంగా నియోజకవర్గంలో అభివృద్ధి చేపట్టనున్నట్లు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్‌లో రూ.13.20 లక్షలతో శనివారం చేపట్టనున్న చైన్ లింక్ ఫెన్సింగ్ పనులు, గ్రీన్‌హిల్స్ కాలనీలో రూ.13.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈఈ హరిలాల్, డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ఇన్‌స్పెక్టర్ భిక్షపతి, రామారావు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



కుషాయిగూడ: నిత్య యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం సొంతమవుతుందని సీఐఎస్ఎఫ్ యూనిట్ ఎన్ఎఫ్‌సీ కమాండెంట్ రాహుల్‌సింగ్ గౌతమ్ అన్నారు. కేంద్ర మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ సహకారంతో కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్(ఎన్ఎఫ్‌సీ)లో జరిగిన స్ట్రెస్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమం శనివారం ముగిసింది. ఆయన మాట్లాడుతూ ఒత్తిడిని దూరం చేసుకోవాలంటే నిత్యం యోగా సాధన తప్పనిసరి అన్నారు. డిప్యూటీ కమాండెంట్ జైశంకర్‌సింగ్, అసిస్టెంట్ కమాండెంట్ కెమ్ చంద్ పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి



గ్రామీణ భారత్ బంద్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నేతలు

ఉప్పల్: ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఉప్పల్ సీఐటీయూ కార్యాలయంలో వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. సీఐటీయూ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె.వెంకన్న, ఏఐటీయూసీ నేత ఎస్.జగ్గారెడ్డి, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి బూరుగు మారుతిరావు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వ కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటించాల్సిన అవసరం ఉందన్నారు. వెంకటేష్, వెంకట్రావ్, ఎం.నాగేశ్వర్‌రావు, సయ్యద్ అలీ పాల్గొన్నారు.

ఉపకమిషనర్‌కు సమ్మె నోటీసు



అల్వాల్: ఈ నెల 16వ తేదీన దేశవ్యాప్తంగా చేపట్టనున్న కార్మిక సమ్మె భారత్ బంద్‌లో పాల్గొంటామని కోరుతూ శనివారం కార్మిక నేతలు అల్వాల్ సర్కిల్ ఉపకమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ అండ్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నేతలు డి.రాములు, ఎం.సుధాకర్, డీఎస్.శేఖర్ మాట్లాడుతూ జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు మున్సిపల్ కార్మికులంతా సమ్మెలో పాల్గొంటామని తెలిపారు.

అర్హులందరికీ గృహజ్యోతి

మల్లాపూర్: అర్హులందరికీ గృహజ్యోతి పథకం వర్తిస్తుందని టీపీసీసీ ఎస్సీసెల్ కార్యదర్శి హెచ్ఆర్.మోహన్ అన్నారు. నాచారంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సంబంధించి శనివారం ఇంటింటి సర్వే చేపట్టారు. హెచ్ఆర్.మోహన్ మాట్లాడుతూ అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు.

గృహజ్యోతి లబ్ధిదారుల వివరాల సేకరణ



సబ్సిడీ విద్యుత్ కోసం నమోదు చేసుకుంటూ..

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్ చౌరస్తా బద్ది పోచమ్మ దేవాలయం వద్ద శనివారం కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీల అమలులో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు సంబంధించిన గృహజ్యోతి పథకానికి రామంతాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ సిబ్బంది శ్రీకారం చుట్టి లబ్ధిదారుల రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ మీటర్ నంబర్లను నమోదు చేసుకున్నారు.

అద్దెకు ఉంటే వారు అర్హులే..

200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకానికి ఇళ్లలో అద్దెకు ఉండే వారు కూడా అర్హులేనని వారు తమ రేషన్ కార్డు, ఆధార్ కార్డు తాము విద్యుత్ వాడుతున్న మీటర్ నంబర్‌తో పాటు ఇంటి యజమాని ఫోన్ నంబర్‌ను కూడా నమోదు చేయించుకోవాలని విద్యుత్ అధికారులు సూచిస్తున్నారు.

శిల్పారామంలో దేశ భక్తీ గీతాలు ఆలాపన

ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఎస్‌కే కళాక్షేత్రం చైర్మన్ డా.ఎస్‌సీ వెంకట్ ఆచార్య శిష్య బృందంచే భక్తి గీతాలు, దేశభక్తి గీతాలను ఆలపించారు. భక్తి సంగీతంలో అన్నమాచార్య, రామదాసు, త్యాగరాజ కృతులు ఆలపించి మెప్పించారు. రిషి, కీబోర్డు ప్లేచేయగా రాజు తబలా వాయించారు. కార్యక్రమంలో కళాకారులు పరిణిక, షాగున్, తన్వీ, నిరంజని, ఇందిరా, నాగమణి, విరాట్, మేధా, హిమాన్వి, రాఘవేంద్ర కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సాయిరాం, రాఘవేంద్ర థియేటర్స్‌కు నోటీసులు

మల్కాజిగిరి: మల్కాజిగిరిలోని సాయిరాం థియేటర్, రాఘవేంద్ర థియేటర్స్‌కు మల్కాజిగిరి జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు పార్కింగ్ ఫీజు వసూలు చేస్తున్నందుకు నోటీసులు జారీ చేశారు. గత నెల 30వ తేదీన రెండు థియేటర్లలో నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేయడంతో విచారించిన అధికారులు పార్కింగ్ ఫీజు వసూలు నిలిపివేయడంతో పాటు తగిన వివరణ అందజేయాలని నోటీసులు జారీ చేశారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కామాక్షిపురంలో వైద్య శిబిరంలో మందులను పంపిణీ చేస్తూ..

హబ్సిగూడ: పల్లవి ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ నాయకులు మల్క కొమరయ్య ఆధ్వర్యంలో శనివారం హబ్సిగూడ డివిజన్ కామాక్షిపురం పోచమ్మ గుడి వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి పల్లవి ఫౌండేషన్ చైర్మన్, బీజేపీ నాయకులు మల్క కొమరయ్య, హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్, రామంతాపూర్ కార్పొరేటర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. అనంతరం పలువురికి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చింతల కనకారెడ్డి సేవలు మరువలేనివి

కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి



అల్వాల్‌లో మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి జయంతి వేడుకల్లో..

అల్వాల్: మల్కాజిగిరి అభివృద్ధిలో మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి చేసిన సేవలు మరువలేనివని కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అల్వాల్‌లోని కార్పొరేటర్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చింతల కనకారెడ్డి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్‌రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేష్‌గౌడ్, ఢిల్లీ పరమేష్, వీఎన్.రాజు, సంజీవరెడ్డి, సాయిరాంగౌడ్, కన్నాగౌడ్, రాజేందర్, మల్లేష్, సత్యనారాయణ, లోకేష్, గిరి, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల అద్భుత ఆవిష్కరణలు



రామంతాపూర్: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థుల నూతన ఆవిష్కరణ కార్యక్రమం సృజన ఫెస్ట్ శనివారం రాష్ట్ర సాంకేతిక విద్య సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణలు చూస్తుంటే సాంకేతికంగా దేశంలోనే ప్రథమ స్థానం దక్కించుకునే రోజులు చాలా దగ్గరలోనే ఉన్నాయన్నారు. మెకానిక్ విభాగంలో మధిర పాలిటెక్నిక్ కళాశాలకు మొదటి బహుమతి, యాదగిరిగుట్ట పాలిటెక్నిక్ కళాశాలకు రెండో బహుమతి లభించింది. ప్రిన్సిపాల్ వినయ్‌కుమార్, వినోద్ కుమార్, బి.వి.రావు తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన కార్పొరేటర్

గౌతంనగర్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను శనివారం గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. నాయకులు మేకల రాముయాదవ్, మల్లేష్, గౌతం తదితరులు పాల్గొన్నారు.



నేడు హనుమాన్ దేవస్థానం పునర్నిర్మాణ పూజలు

మల్కాజిగిరి: ఓల్డ్ మల్కాజిగిరిలోని హనుమాన్ దేవస్థానం పునర్నిర్మాణం సందర్భంగా శంకుస్థాపన పూజా కార్యక్రమం ఆదివారం ఉదయం 8.43 గంటలకు జరుగుతుందని ఆలయ ఈవో వెంకన్న తెలిపారు. ఆంజనేయస్వామి, శివపంచాయతన నాగేంద్రస్వామి, వెంకటేశ్వరస్వామి, సంతోషిమాత, నవగ్రహ విగ్రహాలను ప్రతిష్ఠిస్తామన్నారు.

నేడు పెరిక కుల సంఘం సమావేశం

గౌతంనగర్: మల్కాజిగిరి నియోజకవర్గం పెరిక కుల సంఘం సర్వసభ్య సమావేశం సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మంచాల సురేష్ సహకారంతో ఆదివారం ఉదయం 10 గంటలకు మల్కాజిగిరి హెడ్ పోస్టాఫీస్ వద్ద బొల్లంపల్లి రెసిడెన్సీలో నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో పెరిక కుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటారని, నియోజకవర్గంలోని పెరిక కుల సభ్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో గోపాల్‌నగర్ కాలనీవాసులు

గౌతంనగర్: గోపాల్‌నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరుతూ శనివారం కాలనీవాసులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిసి కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడుతూ గోపాల్‌నగర్ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, మల్లేష్ యాదవ్, కాలనీవాసులు డీఎస్ఎన్ రాజు, మూర్తి, భాస్కర్ తదితరులు ఉన్నారు.

మధుసూదన్‌రెడ్డికి గౌరవ డాక్టరేట్



మల్లాపూర్: నాచారం సాధన మానసిక దివ్యాంగుల పాఠశాల కార్యదర్శి పి.మధుసూదన్‌రెడ్డికి గౌరవ డాక్టరేట్ వరించింది. శనివారం గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ(యూఎస్ఏ) చెన్నైలోని భారతీయ విద్యభవన్‌లో యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్, చైర్మన్, డాక్టర్ పి.మనుయెల్ చేతులమీదుగా డాక్టరేట్ అందుకున్నారు. 30 ఏళ్లుగా సాధన మానసిక దివ్యాంగుల పాఠశాలను స్థాపించి విద్యార్థులకు చేస్తున్న సేవను గుర్తించి డాక్టరేట్ ప్రదానం చేశారు.

నరేష్ కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం



మల్లాపూర్: దుర్గానగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ నిమ్మగళ్ల నరేష్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. నరేష్ కుటుంబాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులకు రూ.50 వేలను అందజేశారు.

పీవీకి భారతరత్న నిజమైన నివాళి



మల్కాజిగిరి: మాజీ ప్రధానమంత్రి పీవీకి భారతరత్న ప్రకటించడం నిజమైన నివాళిగా మాజీ ఎంపీ చాడా సురేష్‌రెడ్డి అన్నారు. పీవీకి భారతరత్న ప్రకటించిన సందర్భంగా శనివారం మల్కాజిగిరి చౌరస్తాలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. రామక్రిష్ణ, డీఎన్ వెంకటేష్, వాశంశెట్టి, శ్రీనివాస్, వడ్డి సుబ్బారావు, సునీల్‌యాదవ్, బాలచందర్‌గౌడ్ పాల్గొన్నారు

అల్వాల్‌లో జెడ్సీ అభిలాష పర్యటన



అల్వాల్: అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఓల్డ్ అల్వాల్, కానాజీగూడ, మచ్చబొల్లారం తదితర ప్రాంతాల్లో శనివారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అధికారులతో కలిసి పర్యటించారు. ఆమె మాట్లాడుతూ.. రోడ్ల విస్తరణ జంక్షన్ల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ఓల్డ్ అల్వాల్‌లోని ఇందిరాగాంధీ చౌరస్తాలో రోడ్డు విస్తరించాల్సిన అవసరం ఉందని, ఇందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. కానాజిగూడ ప్రధాన రహదారిలో ఉన్న కల్వర్టును విస్తరించాలని తెలిపారు. కొత్త చెరువు బతుకమ్మ కొలనులో వ్యర్థాలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎస్ఈ చిన్నారెడ్డి, డీసీ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

కట్టెల వ్యాపారి అదృశ్యం

కుషాయిగూడ: కట్టెల వ్యాపారి అదృశ్యమైన ఘటన శనివారం చర్లపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. మల్లాపూర్ అశోక్‌నగర్ వాసి సయ్యద్ అజామ్(60) కట్టెల వ్యాపారి. ఈ నెల 8న వ్యాపారం చేసుకునేందుకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.